# ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం



పాడేరు, పెన్ పవర్, ఫిబ్రవరి 4:ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాడేరు జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ యూనిట్స్ వారి ఆధ్వర్యంలో ఈరోజు కళాశాలలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం పురస్కరించుకొని ... క్యాన్సర్ వ్యాధిపట్ల తీసుకోవలసిన జాగ్రత్తలపై విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడమైనది. దీనిలో భాగంగా కళాశాల ఇన్చార్జి

- పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కార్యక్రమం
- అడిషనల్ డి ఎం అండ్ హెచ్ ఓ
- డాక్టర్ టి ప్రతాప్.

ప్రిన్సిపాల్ డాక్టర్ టిఎన్ రసూల్ మాట్లాడుతూ యువత క్యాన్సర్ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండి, ఆరోగ్యకరమైన జీవన శైలిని అలవర్చుకొని, ఆరోగ్యంగా జీవించాలని, చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా, వ్యాయామము యోగ మీద దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎడిషనల్ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ టి ప్రతాప్ మాట్లాడుతూ... క్యాన్సర్ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని, యువత మద్యపానము ధూమపానముకు, గుట్కాలకు దూరంగా ఉండాలని, మరియు రకరకాల క్యాన్సర్ వ్యాధులు పట్ల అవగాహన కల్పించారు. స్త్రీలలో వచ్చే క్యాన్సర్ బ్రెస్ట్ క్యాన్సర్ సర్వేకల్ క్యాన్సర్ గూర్చి విద్యార్థులకు వివరించారు. యువత వ్యాధి నిరోధక శక్తిని పెంచుకోవాలని ఐక్యూఏసి కోఆర్డినేటర్ పి కోటేశ్వరరావు సూచించారు. ఎన్ఎస్ఎస్ నోడల్ ఆఫీసర్ జి గౌరీ శంకర్రావు విద్యార్థినీ విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి , ప్రతిభ కనబరిచిన వారికి మెరిట్ సర్టిఫికెట్స్ అందజేశారు.

## జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఉద్యోగాలకు 9న రాత పరీక్ష



స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, విజయనగరం. ఫిబ్రవరి 04 :

జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ (ఋూూా)లో ఖాళీగా ఉన్న రికార్డ్ అసిస్టెంట్, డేటా ఎంట్రీ ఆపరేటర్ మరియు ఫ్రంట్ ఆఫీస్ కో-ఆర్డినేటర్ పోస్టుల భర్తీకి ఈ నెల 9వ తేదీన రాత పరీక్షలు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ జిల్లా జడ్జి మరియు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ అధ్యక్షులు ఎం. బబిత ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షలు విజయనగరం కోటలోని మోతీ మహల్, ఎం.ఆర్. కాలేజీ (అటానమస్) వేదికగా జరుగుతాయని పేర్కొన్నారు.

షెడ్యూల్ ప్రకారం.. రికార్డ్ అసిస్టెంట్ పోస్టుకు ఉదయం 10:00 నుండి 11:30 గంటల వరకు, డేటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టుకు మధ్యాహ్నం 1:00 నుండి 2:00 గంటల వరకు, మరియు ఫ్రంట్ ఆఫీస్ కో-ఆర్డినేటర్ పోస్టుకు మధ్యాహ్నం 3:00 నుండి సాయంత్రం 4:30 గంటల వరకు పరీక్షలు నిర్వహించబడతాయి. దరఖాస్తుతో పాటు స్టాంపులు అంటించిన కవర్లు పంపిన అభ్యర్థులకు హాల్ టిక్కెట్లను రిజిస్టర్ పోస్ట్ ద్వారా ఇప్పటికే పంపడం జరిగిందని, అవి అందని వారు జిల్లా కోర్టు అధికారిక వెబ్‌సైట్ (ఫ్ట్రజూం://జఱఓఱుఱుస్త్రుతీుఎ.ఎఱశీబతీం.స్త్రశీజ.ఱఅ) నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని సూచించారు. హాల్ టిక్కెట్లపై ఫోటో అటెస్టేషన్ లేని వారు వెంటనే గెజిటెడ్ అధికారితో ధ్రువీకరణ చేయించుకోవాలని, అభ్యర్థులు పరీక్షా సమయానికి కనీసం గంట ముందే కేంద్రానికి చేరుకోవాలని ఈ సందర్భంగా కోరారు.

## ఐఎఫ్ఆర్ మిలాన్ నేపథ్యంలో సముద్ర భద్రతకు కట్టుదిట్టైన చర్యలు


- ఫిబ్రవరి 14 నుంచి 21 వరకు నిర్దిష్ట సముద్ర ప్రాంతాల్లో వేట నిషేధం
- మత్స్యకారులతో అవగాహన సదస్సు నిర్వహించిన అధికారులు




విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఫిబ్రవరి 04 :ఇండియన్ నేవీ ఆధ్వర్యంలో విశాఖపట్నంలో నిర్వహించనున్న ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ -- మిలాన్ కార్యక్రమాల నేపథ్యంలో సముద్ర భద్రతను పటిష్టం చేయడానికి అవసరమైన చర్యలను అధికారులు చేపట్టారు. ఈ క్రమంలో మూలపాలెం గ్రామంలో మత్స్యకారులకు అవ గాహన సదస్సు నిర్వహించారు.మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ పి. లక్ష్మణరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో, ఫిబ్రవరి 14 నుంచి 21 వరకు నేవీ బోట్లు నిలుపుదల చేసే నిర్దిష్ట సముద్ర ప్రాంతాల్లో చేపల వేట చేపట్టకుండా, బోట్ల సంచారం కూడా నిలిపివేయాలని మ త్స్యకారులకు అధికారులు స్పష్టం చేశారు. భద్రతా కారణాల దృష్ట్యా నేవీ జారీ చేసిన మార్గ దర్శకాలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటిం చాలని విజ్ఞప్తి చేశారు.అలాగే బీచ్‌లు, తీర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుతూ పర్యావ రణ పరిరక్షణకు మత్స్యకారులు సహకరించాల ని సూచించారు. జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మ కంగా నిర్వహించనున్న ఈ కార్యక్రమం విజయ వంతానికి ప్రజల సహకారం అత్యంత కీలకమని అధికారులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ ఎఫ్‌డీఓ మురళీ, మెరైన్ పోలీసు అధికారులు బి.కె.వి. ప్రసాద్, శ్రీనివాస్, ఇండియన్ నేవీ అధికారులు మధు సూదన్, సునీల్‌తో పాటు స్థానిక మత్స్యకారు లు పాల్గొన్నారు.

## రేపు కినపర్తి లో బిజెపివిస్తృతస్థాయి సమావేశం



కొయ్యూరు, పెన్ పవర్ ఫిబ్రవరి 4:ఈనెల 6న శుక్రవారంనాడు మండలంలోని కినపర్తి గ్రామంలో భారతీయ జనతా పార్టీ విస్తృత స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు పార్టీ మండల ప్రధాన కార్యదర్శి-2 సెగ్గే సన్యాసిరావు తెలిపారు. బుధవారం స్థానిక విలేకరులకు ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. బిజెపి కొయ్యూరు మండల అధ్యక్షుడు సంపరి శివకుమార్ అధ్యక్షతన నిర్వహించనున్న ఈ సమావేశానికి పార్టీ అల్లూరి జిల్లా అధ్యక్షురాలు మఠం. శాంతకుమారి, పార్టీ పాడేరు నియోజకవర్గం ఇన్చార్జి, ట్రైకర్ డైరెక్టర్ కూడా కృష్ణారావు, అరకు నియోజకవర్గ ఇన్చార్జి పాంగి రాజారావు, పాడేరు ఏఎంసి చైర్ పర్సన్ మంగతల్లి తదితరులతో పాటు పలువురు జిల్లాస్థాయి నేతలు హాజరు కానున్నారన్నారు. ఈ సమావేశంలో రానున్న స్థానిక సంస్థలు ఎన్నికలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అనుసరించాల్సిన విధివిధానాలు, పార్టీ బలోపేతం తదితర విషయాలపై చర్చించడం జరుగుతుందన్నారు. అలాగే కినపర్తి పంచాయతీతో పాటు మండలంలోని పలు గ్రామాలకు చెందిన పలువురు వార్డు సభ్యులు పేసా కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో కార్యకర్తలు జిల్లా అధ్యక్షురాలి సమక్షంలో పార్టీలో చేరనున్నట్లు ఆయన తెలిపారు. కావున మండలంలో గల బిజెపి నేతలు కార్యకర్తలు వివిధ నామినేటెడ్ పదవుల్లో కొనసాగుతున్నవారు అభిమానులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల కార్యదర్శి సన్యాసిరావు కోరారు.

## 43 మందికి తప్పులు లేని పాసుపుస్తకాల పంపిణీ



జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్

పాడేరు, పెన్ పవర్,ఫిబ్రవరి 4: అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండలంలోని గిరిజన రైతుల దశాబ్దాల కల నెరవేరింది. బుధవారం మండలంలోని బొక్కెళ్లు గ్రామంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్, 43 మంది రైతులకు ఎటువంటి తప్పులు లేని పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేశారు. గత కొంతకాలంగా భూమి రికార్డుల్లో ఉన్న సాంకేతిక లోపాలు, పేర్ల తప్పుల వల్ల గిరిజన రైతులు ఇబ్బందులు పడుతున్న విషయం కలెక్టర్ దృష్టికి వచ్చింది. దీనిపై స్పందించిన ఆయన, రెవెన్యూ యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి, తప్పులను సరిదిద్దారు. నేడు నేరుగా గ్రామానికే వచ్చి రైతులకు పూర్తి హక్కులతో కూడిన పుస్తకాలను అందజేశారు. పాస్ పుస్తకాల ముద్రణకు ముందే సంబంధిత రెవెన్యూ అధికారులు ప్రతి రికార్డును క్షుణ్ణంగా పరిశీలించి, స్వయంగా గ్రామస్తుల వద్దకు వెళ్లి, పాస్ పుస్తకాల్లోని తప్పు ఒప్పులను అడిగి తెలుసుకున్నారు. రికార్డులన్నీ సరిగ్గా ఉన్నాయని నిర్ధారించుకున్న తర్వాతే పాస్ పుస్తకాల ముద్రణ చేపట్టారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో భూ సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. అర్హులైన ప్రతి రైతుకు భూ హక్కులు కల్పించడంతో పాటు, ప్రభుత్వ పథకాలు వారికి నేరుగా అందేలా చూస్తాం. రైతులు ఈ పాసుపుస్తకాల ద్వారా బ్యాంకు రుణాలు మరియు ఇతర ప్రభుత్వ ప్రయోజనాలను పొందవచ్చన్నారు.

చాలా కాలంగా ఎదురుచూస్తున్న పాసుపుస్తకాలు, అదీ తప్పులు లేకుండా చేతికి అందడంతో బొక్కెళ్లు గ్రామ రైతులు ఆనందం వ్యక్తం చేశారు. తమ సమస్యను గుర్తించి పరిష్కరించినందుకు జిల్లా యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక రెవెన్యూ అధికారులు, గ్రామ పెద్దలు మరియు రైతులు పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థులకు చేరువైన డిజిటల్ విద్య

జిల్లా కలెక్టర్ ఎస్. దినేష్ కుమార్



పాడేరు, పెన్ పవర్,ఫిబ్రవరి 4: గిరిజన ప్రాంత విద్యార్థులకు సాంకేతిక విద్యను మరింత చేరువ చేసే లక్ష్యంతో జిల్లా యంత్రాంగం అడుగులు వేస్తోంది. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులోని గుత్తులపుట్టు గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాలలో డిజిటల్ పాఠశాలను జిల్లా కలెక్టర్ ఎస్. దినేష్ కుమార్ బుధవారం ఘనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆరోహణ ఎన్జీవో మరియు ఐ ఆర్ సి టి సి వారి సిఎస్ఆర్ నిధుల సహకారంతో జిల్లాలోని నాలుగు ముఖ్యమైన ఆశ్రమ పాఠశాలలకు కంప్యూటర్లను అందజేసినట్లు తెలిపారు. లోచలిపుట్టు, గుత్తులపుట్టు, బొర్ర, టోకూరు ఆశ్రమ పాఠశాలలు. ఒక్కో పాఠశాలకు 15 కంప్యూటర్ల చొప్పున కేటాయించారు. విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు ప్రపంచంతో పోటీ పడాలంటే డిజిటల్ విద్య ఎంతో అవసరం. ఎన్జీవోలు సామాజిక బాధ్యతతో ముందుకు రావడం శుభపరిణామం అని కలెక్టర్ కొనియాడారు. విద్యార్థులు ఈ డిజిటల్ క్లాస్ రూమ్స్‌ను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. అలాగే, విద్యార్థులకు కంప్యూటర్ వాడకంపై ప్రత్యేక అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ఆరోహణ ఎన్జీవో ఫౌండర్ రాణి పాటిల్, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు పి.బి.కె. పరిమళ, రైల్వే ఉన్నతాధికారులు, ఏటీడబ్ల్యూ పాడేరు అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## స్వదేశీకే ప్రాధాన్యం.. ప్రపంచంలో మూడో స్థానం.. ఇదే మా లక్ష్యం

కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు.




స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ శ్రీకాకుళం. ఫిబ్రవరి 04 : డ్రోన్ల పరిశోధన (=ఙఐ) మరియు విడిభాగాల తయారీ పురోగతిని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఢిల్లీలోని తన కార్యాలయంలో సమీక్షించారు. ఈ సమీక్షలో డ్రోన్ =ఙఐ (రిసెర్చ్ అండ్ డెవలప్మెంట్), విడిభాగాల తయారీలో సాంకేతిక పురోగతి, సవాళ్లు, అవకాశాలపై వివరణాత్మక చర్చ జరిగింది. ఇదే సందర్భంలో పలు కీలక సూచనలను రామ్మోహన్ నాయుడు చేశారు. 2030 నాటికి ప్రపంచంలో మూడవ అతిపెద్ద డ్రోన్ మార్కెట్‌గా భారత్‌ను తయారు చేయాలనే లక్ష్యంతో స్వదేశీ డ్రోన్ తయారీకి ప్రత్యేక దృష్టి పెట్టినట్టు అయన స్పష్టం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు 'మేక్ ఇన్ ఇండియా' మిషన్ లో భాగంగా స్వదేశీ డ్రోన్ ఆవిష్కరణలకు, తయారీకి అందరూ కలిసి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. స్వదేశీ డ్రోన్ సాంకేతికతలపై పెట్టుబడులు సులభతరం చేయడానికి మంత్రిత్వ శాఖలతో కలిసి ఇప్పటికే చర్యలు ప్రారంభించినట్లు తెలిపారు.

## APHE &MOμs అసోసియేషన్ - 2026 డైరీ ఆవిష్కరణ




పాడేరు, పెన్ పవర్, ఫిబ్రవరి 4:ఈరోజు అల్లూరి సీతారామరాజు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో ‘ూూఎజుడమీూ’ం (ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య విద్య మరియు మీడియా అధికారుల సంఘం) - 2026 డైరీ ఆవిష్కరణ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. డి కృష్ణమూర్తి చేతుల మీదుగా ఈ డైరీని ఆవిష్కరించినట్లు జిల్లా డిప్యూటీ డెమో శ్రీమతి పి. సింహాచలం తెలియజేశారు.


ఈ సందర్భంగా ఉద్యోగుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందిస్తూ వారిని నిరంతరం ప్రోత్సహిస్తున్న జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వారికి సంఘం తరపున ఉద్యోగ మిత్రులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ ప్రధానంగా ప్రభుత్వ ఆరోగ్య పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం మరియు ప్రజల ప్రవర్తనలో మార్పు తీసుకురావడానికి కృషి చేస్తున్నారని అన్నారు. ఆరోగ్య అంశాలపై సమాచారం, విద్య మరియు ప్రచార కార్యక్రమాలను రూపొందించుట, టీవీ, రేడియో, పత్రికలు మరియు సోషల్ మీడియా ద్వారా ప్రభుత్వ ఆరోగ్య పథకాలపై ప్రకటనలు విడుదల చేయడం, డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు అవగాహన కల్పించడం, జాతీయ ఆరోగ్య కార్యాక్రమాలపై అవగాహన కలిపించుట, ూచీవీలు, ఆశా (ూూనూ) కార్యకర్తలకు కమ్యూనికేషన్ స్కిల్స్ (ప్రజలతో ఎలా మాట్లాడాలి, ఎలా ఒప్పించాలి) అనే అంశంపై శిక్షణ ఇవ్వడం, పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత మరియు పౌష్టికాహారంపై అవగాహన కల్పించడం జరుగుచున్నదని అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా వంటి గిరిజన ప్రాంతాల్లో, ప్రజలకు వారి సొంత భాషలో (గిరిజన మాండలికాల్లో) ఆరోగ్యంపై అవగాహన కల్పించడంలో డిప్యూటీ డెమో అధికారుల పాత్ర చాలా కీలకం అని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. డి కృష్ణమూర్తి, జిల్లా డిప్యూటీ డెమో శ్రీమతి పి. సింహాచలం, జిల్లా కార్యాలయం సుపరిండేంట్ చినబాబు, జిల్లా గణాంక అధికారి కైలాస్, ఆరోగ్య విస్తరణ అధికారి గుల్లేలి సింహాద్రి మరియు కార్యాలయం సిబ్బంది పాల్గున్నారు.

## ఐవిఆర్ఎస్ ఫోన్ కాల్స్ పై అవగాహన...!

మఠం భీమవరం లో ప్రజలకు అవగాహన




కొయ్యూరు, పెన్ పవర్ ఫిబ్రవరి 4: మండలంలోని అతిమారుమూల అయినా మఠం భీమవరం పంచాయితీలో ఐవిఆర్ఎస్ ఫోన్ కాల్స్ పై అవగాహన కల్పిస్తున్నారు. బుధవారం మఠం భీమవరం పంచాయతీ పరిధిలోని పోతవరం గ్రామంలో పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, వెల్ఫేర్ అసిస్టెంట్ పద్మనాభ రాజు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వచ్చే ఐ వి ఆర్ఎస్ ఫోన్ కాల్స్ పై అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా ఫోన్ కాల్స్ వస్తే తప్పనిసరిగా ఫోన్ లిఫ్ట్ చేసి ప్రభుత్వ అందించే సంక్షేమ పథకాలు గురించి అడుగుతారు అయితే మీరు నచ్చిన సమాధానం చెప్పాలని గ్రామస్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

